విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.31.07-2018.

## అక్రమంగా ప్రభుత్వ నిత్యవసర వస్తువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న కేసులో నిందితునకు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.316/2015 సెక్షన్ 420, 406 ఐ.పి.సి.** మరియు 7(సి) ఆఫ్ ఇ.సి యాక్ట్ కేసులో నిందితుడైన ఇబ్రహీంపట్నం, కొండపల్లికి చెందిన అబ్దుల్ రియాజ్ బాషా(45)కు ది.31.07.2018న 3వ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితునకు రూ.5,000/- జరిమాన విదిస్తూ కోర్టు తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఇబ్రహీంపట్నం, కొండపల్లి గ్రామంలోని ప్రభుత్వ చౌకదర దుకాణం షాపు నెం.15ను నడుపుతున్న పై నిందితుడు ప్రభుత్వం వారు క్రొత్తగా అమలు చేసిన ఈ-పాస్ విధానాన్ని దర్వినియోగం చేస్తు ప్రజలకు అందవలసిన రేషన్ బియ్యం, కిరోసెన్, పంచదారలను తప్పుడు మార్గంలో ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకొను చుండగా, ఇబ్రహీంపట్నం తాహిశిల్‌దార్ శ్రీ యమ్.అరిహర బ్రహ్మాజి మరియు వారి సిబ్బందితో దాడి చేసి అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలించుచున్న సదరు పై నిందితుడిని మరియు వస్తువులను పట్టుకుని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో వశపరచి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ యువకుమార్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడంజరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన ఇబ్రహీంపట్నం, కొండపల్లికి చెందిన అబ్దుల్ రియాజ్ బాషా(45)పై కేసు నిరూపించ బడటంతో, 3వ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు నేరం ఋజువైనందును జడ్జి శ్రీ పి.తిరుమలరావు గారు, ఈ రోజు అనగా ది.31.07.2018న నిందితునకు రూ.5,000/- జరిమాన విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ యమ్.డి.అమీద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, ఐదుగురు సాక్షులను విచారించడం జరిగింది.

---xx---